పంట పొలాలకు రస్తా ఇవ్వాలని హైవే రోడ్డు నిర్మాణంపై ఆందోళన చేస్తున్న రైతులు

పంట పొలాలకు

రోడ్డు సౌకర్యం కల్పించాలి

- అమరావతి హైవే రోడ్డుపై నూతనపల్లె రైతులు ఆందోళన
- రెండ్రోజుల్లో రస్తా సౌకర్యం కల్పిస్తామన్న నేషనల్ హైవే అధికారులు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

పంట పొలాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ కర్నూలు మండలం రైతులతో పాటు నూతనపల్లె గ్రామ రైతులు గురువారం అమరావతి హైవే రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు అమరావతి రోడ్డును స్తంభింపజేశారు. రైతుల ఆందోళనకు మద్దతుగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, మండల గౌరవాధ్యక్షులు, ఈ. తాండ్రపాడు గ్రామ సర్పంచి బాలపీర పాల్గొని మాట్లాడారు. నూతనపల్లె గ్రామం నుండి పొలాలకు వెళ్లే రస్తా మధ్యలో హైవే రోడ్డు నిర్మాణం చేపడు తుండడంతో రైతులు పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతన్నారని చెప్పారు. హైవే రోడ్డు నిర్మిస్తున్న ప్రాంతంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించి పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. నూతనపల్లె గ్రామ రైతుల విలువైన భూములను నేషనల్ హైవే రోడ్డుకు చాలా తక్కువ ధరకు తీసుకున్నారని చెప్పారు. ఎకరా రూ. 60 నుండి రూ. 70 లక్షలు విలువ చేసే భూములను కేవలం రూ. 11 లక్షలు మాత్రమే నష్ట పరిహారం ఇచ్చారని తెలిపారు. అలాంటి రైతుల భూములకు ఏమాత్రం జాప్యం లేకుండా తక్షణమే పొలాలకు వెళ్లే రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నేషనల్ హైవే రోడ్డు అవతల సుమారు 900 ఎకరాలు సారవంతమైన భూములు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం పంటల దిగుబడులు చేతికి వచ్చాయన్నారు. పంటను ఇళ్లకు చేర్చుకోవడానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చేతికొచ్చిన పంటలు దెబ్బతింటాయన్నారు. రోడ్డు సౌకర్యం కల్పించాలని గత 15 రోజులుగా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌కు, డిఆర్‌ఒకు విజ్ఞాపన చేశామన్నారు. రైతులకు పంట పొలాలకు వెళ్లేందుకు వీలుగా రస్తా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారే తప్ప ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రైతులు అమరావతి హైవేపై ఆందోళన చేస్తున్న విషయం తెలిసిన హైవే, పోలీసు అధికారులు చేరుకున్నారు. రైతులతో, రైతు సంఘం నాయకులతో చర్చలు జరిపారు. వెంటనే రస్తా సౌకర్యం కల్పిస్తామని, 12వ తేదీ సాయంత్రంకల్లా ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు తిరిగే దానికి సౌకర్యంగా ఉండేటట్లు చేస్తామని హామీనిచ్చారు. దీంతో రైతులు ఆందోళన కార్యక్రమం విరమించారు. 12వ తేదీ నాటికి రోడ్డు సౌకర్యం కల్పించకపోతే సూదిరెడ్డిపల్లి దగ్గర ఉన్న హైవే రోడ్డు, నన్నూరు టోల్గేట్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని నాయకులు, రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్, శ్రీనివాసులు, నజీర్ అహ్మద్, కృష్ణా, ఉమాకాంత్, వెంకటేశ్వర్లు, రాముడు, త్రినేత్ర, టి.రామకృష్ణ, నబిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్ల చేతివాటం..!

- 'హద్దుల్లో' మార్పులు, చేర్పులు
- రీ సర్వేలో రైతుల భూములు గోల్‌మాల్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండల సర్వేయర్లు సర్వేలో చేతివాటం ప్రదర్శించారు. రీసర్వేలో భాగంగా రైతుల పొలాల హద్దుల్లో మార్పులు, చేర్పులు చేసి వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. మండలంలో సర్వేయర్లు కొలిచిన కొలతలు, వారు పెట్టిన కొర్రీలకు హద్దు లేకుండా పోయింది.

రాష్ట్రవ్యాప్తంగా అధికారులు బదిలీలు జరుగుతుండడంతో గ్రామాల్లోని రైతుల్లో ఆందోళన మొదలైంది. 'నా పొలంలో ఎందుకు ఇలా జరిగింద'ని సర్వేయర్లను అడిగితే, 'నీ పక్కన వారు అనుభవంలో ఉన్నంత వరకు ఎల్‌పి నెంబర్ ఇచ్చాం' అని సర్వేయర్లు చెబుతన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆధారాలున్న తమకు విస్తీర్ణం పూర్తిగా చూపించాలని రైతులు సర్వేయర్లను అడిగితే.. 'గతంలో వైసిపి గ్రామ నాయకుడు చెబితేనే నేను సర్వే చేశాను' అని చెబుతున్నారు. లేదా ఆ కొర్రితో డబ్బులు ఆశిస్తున్నారు. రైతుల పొలం హద్దుల్లో గోల్‌మాల్ మొదలైంది. ఇదే మంచి అవకాశమని విఆర్‌ఒలు, సర్వేయర్లు రైతులను మోసం చేయడం మొదలుపెట్టారు. విఆర్‌ఒ రికార్డు మార్చాలంటే మామూళ్లు ఇవ్వాల్సిందే. లేకపోతే 'ఆ సమస్య గురించి నాకు తెలియదు. సర్వేయర్‌కు తెలుస'ని తప్పించుకుంటారు. రీ సర్వేలో జరిగిన కొలతల్లో తేడా వచ్చినా వాటిని సరి చేయడానికి భూమి విలువను బట్టి రూ.5 వేల నుంచి రూ.50 వేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. సచివాలయ సర్వేయర్లను పర్యవేక్షించాల్సిన మండల సర్వేయర్ 'నేను ఇక్కడ రెగ్యులర్ కాదు. ఇన్‌ఛార్జిని మాత్రమే' అని చెప్పడంతో సచివాలయ సర్వేయర్ల ఆగడాలకు హద్దు లేకుండా పోయింది. గువ్వలదొడ్డి, తిమ్మాపురం, పార్లపల్లి, బనవాసి, గుడికల్, కడిమెట్ల, కోటేకల్, దైవందిన్నె, సర్దార్‌పురం గ్రామాల్లో అనేక సర్వే నెంబర్లలో రికార్డులు తారుమారు జరిగినట్లు రెవెన్యూ పాత రికార్డుల ప్రకారం తెలుస్తోంది.

పార్లపల్లి సచివాలయ పరిధిలోని 172సి సర్వే నెంబర్‌లో 30 సెంట్ల కోసం భారీ మొత్తంలో ముడుపులు చేతులు మారినట్లు తెలిసింది. సచివాలయ సర్వేయర్ శ్రీనివాసులుపై రైతులు అనేకమార్లు డిప్యూటీ తహశీల్దార్‌కు, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అతనిపై ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. గువ్వలదొడ్డి గ్రామానికి చెందిన పెద్దయ్య గౌడ్ అనే రైతుకు 236 ఖాతా నెంబర్ గల పాసు పుస్తకంలో 313, 316, 320 సర్వే నెంబర్లలో మొత్తం 4.50 ఎకరాల పొలం ఉంది. రీసర్వేలో తప్పు జరిగి తన రికార్డులు లేకుండా పోయాయి. సర్వేయర్, విఆర్‌ఒ, తహశీల్దార్లను సంప్రదిస్తే ఏదో ఒక కారణం చూపి తప్పించుకుంటున్నారు. ఆ రైతుకు దిక్కుతోచక ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. కలగట్ల గ్రామంలో సచివాలయ సర్వేయర్ విజయ ప్రకాష్ 198, 202, 204 సర్వే నెంబర్లలో సర్వే చేయడానికి ఎకరాకు రూ.7 వేల నుంచి రూ.20 వేల దాకా డిమాండ్ చేసినట్లు బాధితులు వాపోయారు. బనవాసి గ్రామంలో సర్వేయర్ విజయ్ కుమార్ రీసర్వే ముందు ఉన్న రికార్డుల ప్రకారంగా సర్వే చేయకుండా పక్కపక్కనే రైతుల విస్తీర్ణాలను తారుమారు చేసి కలపడం, ఆ ఇద్దరు రైతులను కలిపి మాట్లాడకుండా 'నీకు భూమి ఎక్కువ వచ్చింది' అని చెప్పి ఎక్కువ డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. అలాగే 52, 54 సర్వే నెంబర్లు ఉన్న బనవాసి గ్రామం నుంచి పెద్దకడబూరు వరకు ఉన్న ప్రధాన రహదారి మ్యాప్‌నే మార్చాడు. ఇలా అనేక మంది రైతులు తమకు జరుగుతున్న సమస్యలను సర్వేయర్ దగ్గర ప్రస్తావిస్తే వారికి తన స్టైల్‌లో మాటలు చెప్పి డబ్బులు లాగేస్తున్నాడు.

గతంలో పనిచేసిన విఆర్‌ఒ షేకన్న సర్వే నెంబర్ 125బి2లో 68 సెంట్ల భూమికి సంబంధించిన డి నమూనా పట్టా, పట్టాదారు పాసు పుస్తకం రికార్డులను, పిఒటి యాక్ట్, ఆర్‌ఒఆర్ యాక్ట్ రూల్స్‌ను పాటించకుండా చెల్లని భూమి శిస్తూ రసీదులను పరగణనలోకి తీసుకొని కె.సంజమ్మకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ తప్పుగా ఇచ్చారని బాధితులు వాపోయారు. గ్రామ సచివాలయ సర్వేయర్ విజయ్ కుమార్ డబ్బులు తీసుకొని రీ సర్వేలో భాగంగా భూములను క్రమబద్ధీకరణ చేసే పథకంలో కె.లక్ష్మీ పేరు మీద ఉన్న భూమిని కె.సంజమ్మకు ఎల్‌పి నెంబర్ 1452 ఇచ్చి నమోదు చేశాడు. అక్రమంగా రికార్డులు మార్చిన సర్వేయర్ విజయ్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్‌కు, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.



15న కాటికాపరుల జిల్లా సదస్సు

- జయప్రదం చేయండి : కెజిబిఎస్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఎమ్మిగనూరు పట్టణంలో ఈ నెల 15న జరిగే స్మశానంలో వృత్తిని నిర్వహించే కాటికాపరుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం (కెజిబిఎస్) రాష్ట్ర నాయకులు ఎండి.ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ కోరారు. గురువారం కర్నూలు నగరంలోని కార్మిక కర్షక భవన్‌లో కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి.తిక్కప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి ఆనంద్ బాబు, ఎన్‌జి.కృష్ణ మాట్లాడారు. చనిపోయే ప్రతి మనిషిని పూడ్చే లేదా కాల్చే వృత్తి నిర్వహించే వారి సమస్యల పరిష్కారం పట్ల పాలకులకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. తరతరాలుగా ఈ వృత్తిని నిర్వహిస్తున్నా, ఇది కూడా ఒక వృత్తి అనే స్పృహ పాలకులకు గానీ, అధికారులకు గానీ లేకపోవడం శోచనీయమన్నారు. దేశాన్ని పాలించే పాలకుడైనా, ఎంత పెద్ద అధికారి అయినా చనిపోతే పూడ్చేది, కాల్చేది మాత్రం కాటికాపరులేనని అన్నారు. చావు తంతుల్లో పాల్గొనే వీరంతా కరోనా కంటే భయంకరమైన రోగాలు ప్రభలే స్మశానవాటికల్లో వృత్తి నిర్వహిస్తున్నారని, అలాంటి వారి సమస్యలను గమనించకపోవడం దారుణమన్నారు. జిల్లాలో కాటికాపరులు ఎదుర్కొనే సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహించుకునేందుకు అవసరమైన మరింత చర్చాయుత ప్రణాళిక రూపకల్పన కోసం ఈ నెల 15న ఎమ్మిగనూరులో జరగబోయే జిల్లా స్థాయి సదస్సుకు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవసహాయం, జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, బి.కరుణాకర్, డి.విజయమ్మ, హెచ్.జయరాజు, జిల్లా సహాయ కార్యదర్శులు యం.భాస్కర్, హెచ్.చిన్న మారయ్య, ఎ.గురుస్వామి, ఆర్.హనుమంతు తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో కెజిబిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు యువరాజు, నాగశేషులు, ఈశ్వరయ్య, సహాయ కార్యదర్శులు తాయప్ప, మాదన్న, ప్రకాశం, నాయకులు నాగరాజు, మధు, పరమేష్, కేసన్న, రాముడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెజిబిఎస్ నాయకులు

హమాలీల కూలి రేట్లు పెంచాలి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

సివిల్ సప్లైస్ కార్పొరేషన్ గోడౌన్లో పనిచేసే హమాలీల కూలి రేట్లు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ నాగ సుధాకు సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణ, జిల్లా కార్యదర్శి బజారి, నాయకులు సోలమన్ రాజు, చంద్ర వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా ప్రస్తుతం అమలు చేస్తున్న కూలి రేట్ల ఒప్పందం గత ఏడాది డిసెంబర్ నాటికే ముగిసిందన్నారు. క్వింటాకు రూ.25 నుండి రూ.40కు పెంచాలన్నారు. హమాలీలందరికీ దసరా బోనస్ కూడా ఇవ్వాలని వారు కోరారు.

అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి

- పలు పార్టీలు, ప్రజాసంఘాలు డిమాండ్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేయాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం నగరంలోని స్థానిక ఎస్‌టియు భవనంలో ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి డేవిడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజా హుస్సేన్, బజారన్న, బీఎస్పీ నాయకులు సూరిబాబు, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, వైసిపి నాయకులు షరీఫ్, ఎఐటియుసి నాయకులు మనోహర్ మాణిక్యం, బీసీ సంఘం నాయకులు శేష ఫణి, పౌరహక్కుల సంఘం నాయకులు నరసింహులు, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు రవికుమార్, ముస్లిం మైనార్టీ నాయకులు చాంద్ బాషా, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పుల్లారెడ్డి, ఎస్సీ, ఎస్టీ నాయకులు నాగన్న, ప్రజాపరిరక్షణ సమితి అధ్యక్షులు కే.బలరాము, పి .రవి కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దుపరిచి ఈ అక్రమాలకు పాల్పడిన కమిటీ అధ్యక్షులను, డిసిఓపై క్రిమినల్ కేసులు బనాయించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

బాపనదొడ్డిలో తాగునీటి ఇక్కట్లు

- పట్టించుకోని అధికారులు, పాలకులు

ప్రజాశక్తి - క్రిష్ణగిరి

క్రిష్ణగిరి మండలం బాపనదొడ్డి గ్రామంలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో దాదాపు 400 ఇళ్లు ఉన్నాయి. గత ఆరేళ్లుగా తాగునీరు అందక గ్రామాల్లో ప్రజలు అలమటిస్తున్నారు. కొన్ని కిలోమీటర్ల దూరం వెళ్లి వృథాగా పోతున్న నీరు తెచ్చుకొని గడుపుతున్నారు. ప్రభుత్వం కొన్ని రూ.లక్షలు వెచ్చించి తాగునీటి సరఫరా ట్యాంకు ఇంటింటికి కుళాయిలు వేసింది. అది మూడు నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. అధికారులకు, నాయకులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆ గ్రామంలోని పెద్దలు, పిల్లలు దొబ్బుడుబండి వేసుకుని చాలా దూరం వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలు, యువకులు అంతా కలిసికట్టుగా వెళ్లి అధికారులకు, పాలకులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. తాగునీరు లేక ఎక్కడెక్కడ నుంచో తెచ్చుకొని ఇబ్బందులు పడుతుంటే అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని పేర్కొన్నారు. అధికారులు, నాయకులు సమస్యను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

పూర్తయినా.. నిర్లక్ష్యం...

- బ్రాహ్మణదొడ్డిలో రక్షిత నీటి కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-సి బెళగల్



మండలంలోని బ్రాహ్మణదొడ్డిలో సురక్షితమైన నీటి కోసం గ్రామస్థులు ఎదురు చూపులు చూస్తున్నారు. మండలానికి మారుమూల గ్రామమైన బ్రాహ్మణదొడ్డికి గత ప్రభుత్వంలో నీటి పథకం పనులు చేపట్టారు. దాహార్తిని తీర్చే నీటి పథకం ఇటీవల పూర్తయింది. కానీ సంబంధించిన నీటి పథకం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలిసింది. ఫలితంగా ప్రజలు సురక్షితమైన నీటి కోసం ఇతర గ్రామాల నుండి వచ్చే నీటినే తాగుతున్నారు. కొందరైతే ట్యాంకు నీటిని తప్పక తాగాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఇప్పటికైనా ముందే మేలుకొని ఆ నీటి పథకం ప్రారంభానికి సన్నాహాలు చేయాలనీ పలువురు కోరుతున్నారు.

తహశీల్దార్ కార్యాలయం తనిఖీ

ప్రజాశక్తి - మద్దికెర

మద్దికెర తహశీల్దార్ కార్యాలయాన్ని ఆర్‌డిఓ భరత్ నాయక్ గురువారం తనిఖీ చేశారు. రీ సర్వేలో ఉన్న భూముల సమస్యలను సరి చేయాలని సిబ్బందికి సూచించారు. భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతన్నలకు వారికి పరిష్కారం చేయాలన్నారు. తహశీల్దార్ హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు అగ్రికల్చర్, రెవెన్యూ అధికారుల సహకారంతో ఈ క్రాపింగ్ బుకింగ్ చేసిన రైతు పొలాల్లో గురువారం ఆయన తనిఖీ చేయడం జరిగిందన్నారు. వీఆర్వోలు రంగస్వామి, రషీద్, పక్కిరప్ప, శివన్న, దామోదర్, మోదిన్ పాల్గొన్నారు.

బీటింగ్ హార్ట్ ఆపరేషన్లు విజయవంతం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో ఎన్‌టిఆర్ వైద్య సేవలో భాగంగా బీటింగ్ హార్ట్ ఆపరేషన్లు విజయవంతమయ్యాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్టెమి ప్రోగ్రామ్ పెట్టిన తర్వాత గుండె జబ్బులను తొందరగా గుర్తించడానికి వీలవుతోందని తెలిపారు. ఎవరైనా గుండె జబ్బు లక్షణాలుంటే దగ్గరలోని సిహెచ్‌సికి వెళితే అక్కడ వారికి ఈసీజీ తీసి డాక్టర్ల సలహా తీసుకుంటారని చెప్పారు. అవసరమైతే వారికి రూ.40 వేల విలువ గల త్రాంబోలైసిస్ ఇంజక్షన్ ఇచ్చి దగ్గరలోని పెద్దాస్పత్రికి పంపిస్తారని తెలిపారు. పెద్దాస్పత్రిలో వారికి ఆంజియోగ్రామ్, అవసరమైతే స్టెంట్ కూడా వేస్తారని చెప్పారు. కొందరికి బైపాస్ ఆపరేషన్ కూడా అవసరమవుతుందన్నారు. అలాంటివి కూడా ఎన్‌టిఆర్ వైద్య సేవలో గుండె జబ్బు రోగులకు ఉచితంగా చేస్తారని తెలిపారు. కర్నూలు ప్రభుత్వాస్పత్రి లోని గుండె, ఊపిరితిత్తుల శస్త్రచికిత్స విభాగంలో వారం క్రితం ఐదుగురు రోగులకు బైపాస్ సర్జరీ బీటింగ్ హార్ట్ పద్ధతిలో విజయవంతంగా చేశామని తెలిపారు. ఇవన్నీ చాలా కాంప్లికేటెడ్ కేసులని, ఈఎఫ్ తక్కువగా ఉన్నవని చెప్పారు. అయినప్పటికీ బీటింగ్ హార్ట్ పద్ధతిలో చేయడం వల్ల తొందరగా రికవరీ కావడం డిశ్చార్జీకి రెడీ కావడం జరిగిందని తెలిపారు. సరస్వతి అశోక్ నగర్, రామలింగేశ్వరి రుద్రవరం (నంద్యాల), శ్రీనివాసులు మంత్రాలయం, కనకన్న పలుకూరు, గౌసు దేవనకొండకు చెందినవారని చెప్పారు. ఆపరేషన్లలో సహకరించిన మత్తుమందు వైద్యులు కొండారెడ్డికి, సర్జరీ వైద్యులు రవీంద్ర, హిమబిందుకు, నర్సింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సిటివిఎస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమబింద పాల్గొన్నారు.

గుండె ఆపరేషన్లు చేయించుకున్న వారితో ఉన్న డాక్టర్ ప్రభాకర్ రెడ్డి

బీడీ వర్కర్స్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బీడి వర్కర్స్ కాలనీలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలని కర్నూలు నగర పాలక సంస్థ మేనేజర్ చిన్న రాముడుకు సిపిఎం నాయకులు గురువారం వినతి పత్రం సమర్పించారు. కర్నూలు నగరంలోని జొహరాపురం 19వ వార్డు పరిధిలోని బీడి వర్కర్స్ కాలనీ నందు సిసి రోడ్లు కాలువలు, లేక జనాలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు. చిన్న పాటి వర్షం వచ్చిందంటే మొత్తం కాలనీ అంతా బురదమయం అవుతుందని, కాలనీ నుండి రాకపోకలకు చాలా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఉందని తెలిపారు. తాము కూడా పన్నులు చెల్లిస్తున్నామని, తాము కూడా కార్పొరేషన్ పరిధిలో భాగమే అనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్, సీనియర్ నాయకులు డి పార్వతయ్య, నగర నాయకులు మహబూబ్ బాషా, కాలనీవాసులు ఎండి నబి, సయ్యద్ అహ్మద్, చోటు భాయ్, అల్లా బకాష్, అన్వర్ బాషా, అబ్దుల్ రసూల్, యూసుఫ్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి - పత్తికొండ

పత్తికొండ పట్టణంలో గురువారం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పత్తికొండ అర్బన్ సీఐ జయన్న పట్టుకున్నారు. పత్తికొండ తహశీల్దార్ రమేష్ బాబు ట్రాక్టర్లకు జరిమానా వేశారు. అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ జయన్న హెచ్చరించారు. ఇసుక కావలసినవారు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తీసుకెళ్లాలని అన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కల్లూరు అర్బన్ శరీన్ నగర్‌లో శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణంలో దుర్గాదేవి మాత విగ్రహం ఏర్పాటు చేసి హాజరైన ముఖ్య అతిథులు అందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కల్లూరు ఎంఇఒ శ్రీనివాసులు, కార్పొరేటర్లు సంగాల సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి కాంట్రాక్టర్ వేణుగోపాల్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగమదిలేటి, బి గంగాధర్, పూజారి హరి కిషోర్ శర్మ, పుల్లన్న, కే లింగన్న, కే సోమేశ్ పాల్గొన్నారు.

పాల్గొన్న సుదర్శన్ రెడ్డి, దండు లక్ష్మీకాంతారెడ్డి, నాగమద్దిలేటి

మార్షల్ ఆర్ట్స్‌ను ఒక సబ్జెక్టుగా చేర్చాలి

- ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌ను ఒక సబ్జెక్టుగా చేర్చి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న మున్సిపల్ పార్కులో సీనియర్ తైక్వాండో శిక్షకుడు టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తైక్వాండో క్రీడాకారులకు ట్రాక్ షూస్, పంచ్ గార్డ్స్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాలికలు ఉన్న కళాశాలల్లో, కో ఎడ్యుకేషన్ కళాశాలల్లో బాలికల ఆత్మ రక్షణ కోసం కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఎంతైనా అవసరమని చెప్పారు. ఇందుకోసం అన్ని కళాశాలలో దీనిని ఒక సబ్జెక్టుగా చేర్చి ప్రత్యేకంగా వ్యాయామ ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం దేశంలో అమ్మాయిలు బయటికి వెళ్తే ఇంటికి వచ్చేంత వరకు తల్లిదండ్రులు ఆందోళన చెందే పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితుల నుంచి బయట పడాలంటే వారికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఎంతైనా అవసరం అని చెప్పారు. కరాటే సాధన చేయడం వల్ల వారిలో ఆత్మ రక్షణ పెంపొందడంతోపాటు, మానసికంగా శారీరకంగా దృఢంగా తయారవుతారని వివరించారు.

క్రీడా ఉపకరణాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

15న షేర్ల ఇన్షియల్ పబ్లిక్ ఆఫరింగ్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫరింగ్ పేరుతో షేర్లను ప్రత్యేక పబ్లిక్ ఆఫర్ పేరుతో ఈనెల 15న విక్రయాలు ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ రూ.10 ముఖ విలువ చేసే ఒక్కో షేర్‌ను రూ.1, 865 నుండి రూ.1960 వరకు ధర శ్రేణి యాంకర్ ఇన్వెస్టర్ బిల్డింగ్ ఈ నెల 14న ఉంటుందన్నారు. బిడ్, ఆఫర్ ప్రారంభ తేదీ ఈ నెల 15వ తేదీగా పేర్కొన్నారు. కనీసం 7 ఈక్విటీ షేర్లకు, ఆపై 7 ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. క్రిసిల్ నివేదిక ప్రకారం సివై 2023లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాల ప్రకారంగా తమ సంస్థ ప్రపంచం లోనే మూడో అతి పెద్ద ఓఈఎం ఉన్న హ్యుందాయ్ మోటార్ లిమిటెడ్ భాగంగా ఉందన్నారు. కంపెనీ షేర్లు బిఎస్ఈ లిమిటెడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, స్టాక్ ఎక్స్ఛేంజి లిస్టులో చేర్చడం జరుగుతుందని చెప్పారు. కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెటింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ఎస్‌బిఈ సెక్యూరిటీస్ అండ్ క్యాపిటల్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేపీ మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మోర్గాన్ స్టోన్లీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఈ ఆఫర్లకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం హ్యుందాయ్.కో.ఇన్‌లో లాగిన్ అవ్వాలని వారు సూచించారు.

తైక్వాండో క్రీడాకారులకు

ఎమ్మెల్యే గౌరుచరిత అభినందన

ప్రజాశక్తి - కర్నూలు హాస్పటల్

రాష్ట్రస్థాయిలో మెడల్స్, సర్టిఫికెట్లు సాధించిన తైక్వాండో క్రీడాకారులను పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి గురువారం అభినందించారు. ఈనెల 6, 7, 8న తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎజిఎఫ్ స్కూల్ గేమ్స్ అండర్-17 బాలికలు, బాలుర తైక్వాండో కోచ్ జి.షబ్బీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ముగ్గురు క్రీడాకారులకు బ్రాంజ్ మెడల్స్ వచ్చాయి. ముందుగా సెప్టెంబర్ 30న నంద్యాల పద్మావతినగర్ ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బ్రాంజ్ మెడల్ సాధించిన డి.సుగంధిని 49 కిలోల విభాగం, బి.లైక్యశ్రీ 63 కిలోల విభాగం, జి.కార్తీక 68 కిలోల విభాగం, బి.పవన్ వెంకట సాయి, జి.ఇర్ఫాన్ అహ్మద్, డి.రేవంత్ సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఎమ్మెల్యే గౌరుచరిత నివాసంలో క్రీడాకారులను అభినందించారు. వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఎమ్మెల్యే కుమారుడు గౌరు జనార్ధన్‌రెడ్డి, తైక్వాండో కోచ్ జి.షబ్బీర్‌హుస్సేన్, ప్రజాశక్తి డెస్క్ ఇన్‌ఛార్జి పానుగంటి చంద్రయ్య, క్రీడాకారుల తల్లిదండ్రులు వినోద్, ప్రమోద్ పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, తదితరులు

పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

బట్టలు అందిస్తున్న ఎమ్మెల్యే బీవీ

మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి బట్టలు పంపిణీ చేశారు. గురువారం విజయవాడ వరదల్లో విధులు చేపట్టిన పారిశుధ్య కార్మికులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు బట్టలు పంపిణీ చేసినట్లు బీవీ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు కోఆపరేటివ్ స్టోర్స్ కార్యాలయం పరిశీలన

ఎమ్మిగనూరు కో ఆపరేటివ్ స్టోర్స్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి పరిశీలించారు. స్టోర్స్ పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షించారు. స్టోర్స్ ఛైర్మన్ గట్టు అల్తాఫ్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఎపిఎంలకు ఆహ్వానం, వీడ్కోలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎపిఎంకు వీడ్కోలు పలుకుతున్న సిబ్బంది

మంత్రాలయం మండల వైకెపి ఎపిఎంగా పని చేసిన జయశ్రీకి వీడ్కోలు, బదిలీపై వచ్చిన రాజశేఖర్‌కు సిబ్బంది స్వాగతం పలికారు. గురువారం స్థానిక వైకెపి కార్యాలయంలో వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి ఎమ్మిగనూరుకు బదిలీ అయిన జయశ్రీకి శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఆమె స్థానంలో కౌతాళం మండలం నుంచి మంత్రాలయం ఎపిఎంగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమిరెడ్డిని కూడా సిబ్బంది పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించాలని అధికారులను కోరారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

వాల్మీకి గుంటప్పను పరామర్శిస్తున్న భాస్కర్ రెడ్డి

నియోజకవర్గంలో కార్యకర్తలకు అండగా ఉంటామని టిడిపి సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆదోనిలోని బోయగేరిలో అనారోగ్యంతో ఇంట్లో ఉన్న టిడిపి పట్టణ అధ్యక్షులు వాల్మీకి గుంటప్పను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం గుంటప్ప కృషి చేశారన్నారు. షుగర్ వ్యాధితో అనారోగ్యం పాలైన గుంటప్ప మెరుగైన చికిత్స పొందాలని ధైర్యం చెప్పారు. అధైర్య పడవద్దని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సోమశేఖర్ రెడ్డి, మల్లేశప్ప, రాముడు, కాశీ ఉన్నారు.

కాజీపురం పంప్ హౌస్‌కు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - చిప్పగిరి

పూజలు నిర్వహిస్తున్న నాయకులు

కాజీపురం జలాశయం నుంచి పలు గ్రామాలకు తాగునీరు సరఫరా చేసే పంపుహౌస్ మిషన్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు టిడిపి సీనియర్ నాయకులు గుమ్మనూరు అంపయ్య, రామదుర్గం తిమ్మయ్య, బంటనహాల్ సర్పంచి సుశీలమ్మ తనయుడు సురేష్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. కాజీపురం జలాశయం నుంచి పలు గ్రామాలకు తాగునీరు సరఫరా చేసే బాధ్యతను తాము తీసుకున్నామని తెలిపారు. ఏ అవాంతరాలు ఎదురుకాకుండా కాజీపురం జలాశయం దగ్గర, పంప్ హౌస్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించామని చెప్పారు. తమ ప్రభుత్వ పెద్దలు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు నీటి సరఫరాకు సహకరించాలని కోరారు. టిడిపి నాయకులు ఓబయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సరస్వతి దేవిగా శ్రీమంచాలమ్మ

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని గ్రామ దేవత మంచాలమ్మ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజారులు అమ్మవారికి నిర్మాల్యం చేసి, సరస్వతి అలంకారంలో ఫల, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చనలు, తులసి అర్చనతో శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. దసరా సెలవులు కావడంతో మంచాలమ్మను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

ఆదోనిలో ట్రా'ఫికర్'

- ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడిన రైతులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో ఇరుకు రోడ్లతో వాహనదారులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. రోడ్లు వెడల్పు చేయిస్తామని, అక్రమ నిర్మాణాలు తొలగిస్తామని అధికారంలోకి రాకముందు ఎమ్మెల్యే పార్థసారథి ఇచ్చిన హామీని ఎమ్మెల్యే కాగానే మరిచారని పురవాసులు విమర్శిస్తున్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఆస్పరి బైపాస్ నుంచి టర్నింగ్, మున్సిపల్ రోడ్డు, పాత ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా వాహనాలు రాకపోకలు సాగించాల్సి ఉంది. మున్సిపల్ రోడ్డులో దుకాణాల ముందు రోడ్డు వెంట బైకులు నిలపడం వల్ల ఇరుకుగా మారింది. అసలే వ్యవసాయ సీజన్ కావడంతో ఉదయం 11 గంటల వరకు పంట ఉత్పత్తులతో వాహన రాకపోకలతో రోడ్లు రద్దీగా మారుతున్నాయి. ఆ సమయంలో పోలీసులు కూడా లేకపోవడంతో పెద్ద వాహనాలు వస్తుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతున్న పరిస్థితి దాపురిస్తోంది.

ఇబ్బందులు పడిన రైతులు

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు రైతులు పంట ఉత్పత్తులను వాహనాల్లో తరలిస్తున్నారు. గురువారం పాత ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి మార్కెట్ యార్డు ప్రధాన ద్వారం వరకు వాహనాలు బారులు తీరాయి. వచ్చిపోయే వాహనాలు ఒకే గేటు గుండా రాకపోకలు సాగిస్తుండడంతో అసలే రోడ్డు ఇరుకుగా ఉండడంతో వెళ్లేందుకు అవకాశం లేక వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రెండు గేట్లు ఉన్నప్పటికీ ఒకే గేటు ఓపెన్ చేయడం వల్ల సమస్య ఇలా ఉందని రైతులు వాపోతున్నారు. సమీపంలోనే పత్తి ఫ్యాక్టరీలు ఉండడం, వేయింగ్ కాటా వేసుకునేందుకు లోడు వాహనాలు వస్తాయి. రోజూ ఆ రోడ్డు అంతా రద్దీగా ఉండడంతో సమయానికి పంట ఉత్పత్తులను తరలించలేని పరిస్థితి అని రైతులు వాపోతున్నారు. ఆ రోడ్డులో పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టాలని రైతులు, పాదచారులు కోరుతున్నారు.

బారులు తీరిన వాహనాలు

గ్రామీణ ప్రాంత రోగులకు వైద్య సేవలు అవసరం

- తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శేషగిరి, టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య

ప్రజాశక్తి - హొళగుంద

గ్రామీణ ప్రాంత రోగులకు వైద్య సేవలు ఎంతగానో అవసరమని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి స్నేహ శేషగిరి, టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య తెలిపారు. గురువారం హొళగుందలో మెయిన్ కన్నడ పాఠశాలలో మధు హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన శేషగిరి, తిమ్మయ్య మాట్లాడారు. ఎన్‌టిఆర్ వైద్య సేవా పథకం ద్వారా సంపూర్ణ ఉచిత సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య శిబిరాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రస్తుతం ఎక్కువ శాతం చిన్న, పెద్ద అని తేడా లేకుండా గుండె జబ్బులు, షుగర్ వ్యాధులు, కంటి సమస్యలు అధికమవుతున్నాయని చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు డబ్బులు వెచ్చించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాల వల్ల తక్కువ సమయంలో ఎక్కువమంది రోగులను గుర్తించి వైద్య సేవలు అందించవచ్చని చెప్పారు. మధు హాస్పిటల్ హృదయ వైద్యులు డాక్టర్ విశ్వనాథ్ ఎమ్‌డి 90 మంది రోగులకు ఉచిత పరీక్షలు, మందులు అందించారు. మరో 35 మంది గుండె సంబంధిత రోగులకు ఉచిత చికిత్స, స్కానింగ్ పరీక్షలు, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు కూడా అందించారు. ఎన్‌టిఆర్ సేవా సమితి మండల అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్, ఉపాధ్యక్షులు పెద్దహ్యాట వీరేష్, టిడిపి సీనియర్ నాయకులు దుర్గయ్య, టిడిపి మైనార్టీ నాయకులు కె.ఖాదర్ బాష, టిడిపి నాయకులు కురువ మల్లికార్జున, హఫీజ్, మహ్మద్, కబీర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

దేవనకొండలో పూర్వ విద్యార్థుల కలయిక

'ఎఫ్‌ఆర్'లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి -దేవనకొండ

దేవనకొండ ఎఫ్‌ఆర్ హైస్కూల్‌లో 2010 పదో తరగతి బ్యాచి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఉన్న పదో తరగతి విద్యార్థులు ఒక చోటుకు చేరుకొని క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. పదో తరగతిలో పాఠ్యాంశాలు బోధించిన ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఉచ్చీరప్ప, అంకమరావు, పరమేశ్వరప్ప, దివ్య వాణి, రంగన్న, సోమన్న, కాశీనాథ్, నెట్టేకల్ పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - ఆదోని

విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. గురువారం కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ఆదోనిలోని ఫెయిత్ హోమ్‌లో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ... స్పోకెన్ ఇంగ్లీష్, బేసిక్ కంప్యూటర్ ఎంతో ముఖ్యమన్నారు. కంపెనీ ఉద్యోగాల్లో కూడా ఇంగ్లీష్‌తో పాటు కంప్యూటర్ నేర్చుకున్న యువతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఫెయిత్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ డానియల్, ప్రేమ్‌కుమార్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. దానియేలు, ప్రేమ్ కుమార్, ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు దేవదాస్, పీపుల్స్ పాఠశాల స్టాఫ్ మనోజ్, షాజియ, ఉషారాణి, సుమంత్, ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్సీ

పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు వెళ్లిన కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులకు గురువారం ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి చేతులమీదుగా 95 మందికి ఒక్కొక్కరికి రెండు జతల బట్టలను పంపిణీ చేశారు. పారిశుధ్య పనులు చేసి నగరాన్ని మంచిగా తీర్చిదిద్దినందుకు కృతజ్ఞతగా ప్రభుత్వం గుర్తించి రెండు జతల బట్టలను ఇచ్చిందని తెలిపారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

దసరా పండుగ సందర్భంగా కల్లూరు అర్బన్ 34వ వార్డ్ గణేష్ నగర్, 36వ వార్డ్ వాసవి నగర్‌లలో అమ్మవారిని దర్శించుకొని, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నియోజకవర్గ యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. 34, 36వ వార్డుల టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా రమాకాంత రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పెద్దకడబూరు

తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి 61వ పుట్టినరోజు వేడుకలు గురువారం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నరవ రమాకాంత రెడ్డి స్వగృహంలో మండలంలోని వివిధ గ్రామాల టిడిపి నాయకులు శాలువా, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. టిడిపి నాయకులు మల్లికార్జున, అంజనయ్య, వీరేష్ గౌడ్, నరసన్న, రాజు, సుధాకర్, సందీప్ పాల్గొన్నారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆస్పరి

ఆదోని మండలం సాదాపురం బస్టాండ్ సమీపంలో గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొని ఆస్పరి గ్రామానికి చెందిన మూలింటి అంజి (49) మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... ఆస్పరి గ్రామానికి చెందిన అంజి సాదాపురం బస్టాప్ దగ్గర ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో విధులు నిర్వహిస్తున్నారు. అంజి తెల్లవారుజామున టీ తాగేందుకు సిబ్బందితో కలిసి రోడ్డు పక్కనే ఉన్న టీ కొట్టుకు వెళ్లారు. టీ తాగి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మృతునికి భార్య లలిత, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల ఆయన సోదరుడు, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ సర్పంచి మూలింటి నారాయణ, కెడిసిసి బ్యాంకు జిల్లా మాజీ డైరెక్టర్ రాఘవేంద్ర, ఆస్పరి సర్పంచి మూలింటి రాధమ్మ, జడ్‌పిటిసి దొరబాబు, మూలింటి సుదర్శన్, ఆదోని మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

కోలుకోలేక యువతి మృతి

ప్రజాశక్తి - నందవరం

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువతి కోలుకోలేక గురువారం మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు... మాచాపురం గ్రామానికి చెందిన నయోమి (17) జీవితంపై విరక్తి చెంది ఈనెల 1న ఇంట్లో నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆమె గత నాలుగు నెలలుగా కండరాళ్లు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. వైద్యులను సంప్రదించినా ఆరోగ్య పరిస్థితి మెరుగు పడకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆమె కోలుకోలేక గురువారం మృతి చెందారు. ఆమె తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం

జిల్లా డైరెక్టర్ రాముడు ఎన్నిక పట్ల హర్షం

ప్రజాశక్తి - కోసిగి

గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్‌గా కోసిగి రాముడు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జంపాపురం గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు వీరనాగప్ప, లక్ష్మారి గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు ఈరన్న హర్షం వ్యక్తం చేశారు. గురువారం వారు మాట్లాడారు. రాముడును ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన ఉమ్మడి జిల్లాలో ఉన్న 430 గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అధ్యక్షులకు, కురువ సంఘాల నాయకులు, వృత్తి సంఘాల జిల్లా నాయకులు వెంకటరాముడు, జొహరాపురం మల్లేష్, గోవిందు, రామకృష్ణ, ఆంజనేయులు, శేఖర్, శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు.

డిక్లరేషన్ పత్రం అందుకుంటున్న రాముడు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఆస్పరి

గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు సిఐ మస్తాన్ వలీ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. ఆస్పరి రైల్వే స్టేషన్ సమీపంలో ఓ పొలంలోని కుంటలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని ఆదోని ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుని వయస్సు 45, 50 ఏళ్ల మధ్య ఉంటుందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

మద్యం సీసాలు ధ్వంసం

ప్రజాశక్తి - హాలహర్వి

వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యం సీసాలను పోలీసులు ధ్వంసం చేశారు. గురువారం పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య మాట్లాడారు. 8 కేసుల్లో దొరికిన 22 బాక్సులు, 40 లీటర్ల నాటు సారాను ట్రాక్టర్‌తో తొక్కించి ధ్వంసం చేశామని తెలిపారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిఐ శ్రీనివాస్ నాయక్, ఎస్ఐ చంద్ర పాల్గొన్నారు.

కెజిబివి, ఆదర్శ పాఠశాలల్లో

ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం : ఎంఇఒ

ప్రజాశక్తి - మద్దికెర

కెజిబివి, ఆదర్శ పాఠశాలలో మహిళలు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి రంగస్వామి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెజిబివిలో అసిస్టెంట్ కుక్ ఉద్యోగాలు 2, ఆదర్శ పాఠశాలలో చౌకిదార్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ కుక్, హెడ్ కుక్ ఉద్యోగాలకు చదువు అవసరం లేదని, చౌకిదార్ ఉద్యోగానికి మాత్రం ఏడవ తరగతి చదివినట్లుగా సర్టిఫికెట్ ఉండాలన్నారు. ఈనెల 15లోపు మండల విద్యాధికారి కార్యాలయానికి దరఖాస్తులు అందించాలన్నారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు

రెండు రోజులు సెలవు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

దసరా పండగ నేపథ్యంలో కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు రెండు రోజులు సెలవు ఉంటుందని మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్.జయలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి 14న సోమవారం మార్కెట్ తెరచుకుంటుందని తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KURNOOL
O.S.NO.51/2020

T.Hemalatha ...Plaintiff
-Vs-
K.Siva Reddy & Others. ...Defendents

To Defendant No-2
1) Smt. Raziakhatoon
W/o Abdul Gafoor
House wife, aged about 53 Years,
R/o Kothapeta, Kurnool (Town),
Kurnool (Dist)

పై కోర్టు యందు వాది దావా షెడ్యూలు దాఖల ప్లాటు స్థలములోకు ప్రతివాది అయిన నిన్ను శాశ్వత నిషేదం కోరుతూ పై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావా పైన నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 19-11-2024 ఉ॥10.30 నిమిషములకు పై కోర్టు యందు హాజరయి తెలుపు కొనవలెను. లేనిచో నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

యం.డి.వి.జోగయ్యశర్మ,
వాది పరం అడ్వకేట్, కర్నూలు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KURNOOL
I.A.NO.92/2020 IN O.S.NO.51/2020

T.Hemalatha ...Petitioner
-Vs-
K.Siva Reddy & Others. ...Respondents

To Respondent No-2
1) Smt. Raziakhatoon
W/o Abdul Gafoor
House wife, aged about 53 Years,
R/o Kothapeta, Kurnool (Town),
Kurnool (Dist)

పై కోర్టు యందు అర్జిదారుడు అర్జిదాఖల ప్లాటు స్థలములోకు రెస్పాండెంటు అయిన నిన్ను అక్రమముగా ప్రవేశించకుండా అలాగే నీ యొక్క అనుచరులు ప్రవేశించకుండా పై అర్జిదాఖలు చేసియున్నారు. సదరు అర్జిపైన నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 19-11-2024 ఉ॥10.30 నిమిషములకు హాజరు తెలుపు కొనవలెను లేనిచో నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

షెడ్యూలు

Vacant House Plot No.346, Located in Vasvi Nagar Part of the Appraved Layout in L.P.No.495/1982 Laid in S.No.137.A1, A2 and 137 B1, A1 of Joharapuram Naw with in rural municipal corporation limts. Kurnool SB
Measuring
East - West :
40 Feet and North to south : 60 Feet
Bounded on
Esst : Plot No. 347
West : Plot No. 345
North : 33 Feet Road
South : Plot No. 355

యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరం అడ్వకేట్,
కర్నూలు.

ప్రకటన
మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A. No. 127/2023 in I.A. No. 15/2014 in I.P. No. 98/2001

G. Jagadeeswar Reddy (Deceased Involant)
A. Ramani W/o. Late G. Jagadeeswar Reddy aged 50 years Hindu, Employee Resident of D.No.41/191, Presently Residing in B.Camp, Kurnool and others ... **Petitioners**
-Vs-
1) K. Lakshmi Devamma & Others ... **Respondents**

Notices to Respondents 3 and R5, R6
R3) V. Purushothama Rao, S/o. Venkateswara Rao, aged about 48 years, R/o. 17-128-A-H, Kottala, Bethemcherla Mandal, Kurnool District.
R5) K.R. Gowri Shankar, S/o. K.R. Kannan, aged about 46 years, Hindu, Working as Lecturer A.P.S.W.R. Junior College, Chinna Tekur Village, Kurnool District.
R6) C. Shankar, S/o. C. Nagoji, aged about 45 years, hindu, Resident of 46-85-4, Habib Mustrack Nagar, Kurnool City.

పై అర్జీలోని అర్జీదార్లు పై కోర్టు నందు I.A. No. 15/2014 in I.P. No. 98/2001ను Restaration Order 9 Rule 9 C.PC కోరి దాఖలు చేసియుంటున్నారు. యిందు విషయమై తమరికి ఏమైన ఆక్షేపణలున్న యెడల 21-10-2024వ తేదీన ఉదయము 10-30 గంటలకు స్వయముగ గాని, వకీలు గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనంత మీ పరోక్షము విచారించి తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
యం.డి.వి. జోగయ్య శర్మ
అర్జీదారుపరము వకీలు,
కర్నూలు.

ప్రకటన
మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జిగారి కోర్టులో
Transfer O.P.No.41/2022

Tropical Agro System (India) Pvt.Ltd.
Chennai repby in Board of Directors.
Through Authorised Singatary
N..Basavaraju s/o N.E. Eswarappa
aged 39 years, Area Sales Manager, Adoni. ...Petitioner
-Vs-
(1) T.K. Prakash & 3 Others. ...Respondents

Notice to Respondents 1 & 2
(R1) T.K.Prakash S/o T.K.Rajagopal Setty aged about 50 yers. C/o Nannesab S/o Chinna Hussein sab, R/o H.No.17-364/1, Kallu Bhavi, Adoni.
(2) Doodekula Nannesab
S/o Chinna Hussein sab, Aged about 48 years, R/o H.No.17-364/1, Kallubahvi, Adoni.

పైన తెలిపిన అర్జీదారు పై నెంబరు Tr.O.P ని పై కోర్టు నందు దాఖలు చేసి యుంటున్నాడు. Adoni Principal Junior Civil Court నందు గల O.S.No. 154/2022 మరియు O.S.No. 157/2022 రెండు దావాలను Hon'ble II Additional Dist Judge Court, Adoni వారి కోర్టు నందు గల O.S.No.13/2006 దావాతో విచారించులాగున ట్రాన్స్‌ఫర్ ఉత్తర్వులు కోరిపై tr O.P. ని దాఖలు చేసియుంటున్నారు. యిందు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టు నందు 28-10-2024వ తేదిన ఉదయము 10.30 గంటలకు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును. అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
యం.డి.వి.జోగయ్యశర్మ,
అర్జీదారు పరము వకీలు, కర్నూలు.

ప్రకటన
మహారాజశ్రీ కర్నూలు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి గారి కోర్టులో
A.S. No. 76/2023

1) Zaheer Ahmed Khan Suri (died) by his L.Rs 3 to 6
2) Dr. Zareena Zhaeer (died) by her R3toR6
3) Farhana K. Suri
4) Shifin Shabanna Khatoon Suri
5) Irshan Ahmed Khan Suri
6) Selma Shahida Khatoon Suri
(amended as per orders in I.A. No. 547/2021 Dt. 22/11/2021)
Plaintiffs 3 to 6 Rep by their special power of Attorney Nagappa Kategari ... **Appellants**
-Vs-
1) Sumulu (Died) by L.Rs. R.16 to R18
2) P. Rathnamma & Others ... **Respondents**

Notices to Respondents 2 and 14
R2) P. Rathnamma W/o. P. Daniel, aged 56 years Hindu, Resident of Lakshmipuram Village, Kallur Mandal Kurnool District.
R14) Jelibabu @ Vagidala Peddabananna S/o. Vagidala Jeli Buddanna aged about 56 years, R/o. Lakshmipuram Village, Kallur Mandal, Kurnool.

ఈ క్రింది షెడ్యులు ఆస్తి విషయమై పై అప్పీలును అప్పీలెంట్స్, పై కోర్టు నందు దాఖలు చేసియుంటున్నారు. యిందు విషయమై తమరికి ఏమైనా ఆక్షేపణలున్నయెడల తేది 25-10-2024న ఉదయము 10-30 గంటలకు పై కోర్టు ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయబడును అని తెలియజేయడమైనది.

SCHEDULE :
The land mesuring A.C. 2.95 Cents in Sy. No. 776/1 of Lakshmipuram Village, Kallur Mandal, Sub-Registration and Kurnool Registration District and bounded as follows:
EAST : Land of Railway Poramboku.
WEST : N.H. 7,
NORTH : Sivalayam Manyam.
SOUTH : Land of Pedda Yellanna, Chinna Yellanna, Chinna Sunkanna and Pedda Sunkanna.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
యం.డి.వి. జోగయ్య శర్మ
అప్పీలెంట్‌పరము వకీలు,
కర్నూలు.

ప్రకటన
మహారాజశ్రీ కర్నూలు జిల్లా ప్రిన్సిపల్ జడ్జి గారి కోర్టులో
I.A. No. 15/2024 in A.S. No. 76/2023

1) Zaheer Ahmed Khan Suri (died) by L.Rs 3 to 6
2) Dr. Zareena Zhaeer (died) by her R3toR6
3) Farhana K. Suri
4) Shifin Shabanna Khatoon Suri
5) Irshan Ahmed Khan Suri
6) Selma Shahida Khatoon Suri
(amended as per orders in I.A. No. 547/2021 Dt. 22/11/2021)
#Plaintiffs 3 to 6 Rep by their special power of Attorney Nagappa Kategari
(amended as per orders in I.A. No. 162/2021 dt : 01/11/2021) ... **Appellants/Petitioners**
-Vs-
1) Sumulu (Died) by L.Rs. R.16 to R18
2) P. Rathnamma & Others ... **Respondents/Defendents**

Notices to Respondents 2 and 14

పై అర్జీని అర్జీదార్లు పై కోర్టు నందు షెడ్యులు దాఖల ఆస్తి విషయములో ad-Interim Injunction Order కోరి పై అర్జీని పై అప్పీలులో దాఖలు చేసియుంటున్నారు. యిందు విషయమై తమరికి ఏమైనా ఆక్షేపణలున్నయెడల 25-10-2024వ తేదీన ఉదయము 10-30 గంటలకు స్వయముగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షమున విచారించి తీర్మానించబడు అని తెలియజేయడమైనది.

SCHEDULE :
The land mesuring A.C. 2.95 Cents in Sy. No. 776/1 of Lakshmipuram Village, Kallur Mandal, Sub-Registration and Kurnool Registration District and bounded as follows:
EAST : Land of Railway Poramboku.
WEST : N.H. 7,
NORTH : Sivalayam Manyam.
SOUTH : Land of Pedda Yellanna, Chinna Yellanna, Chinna Sunkanna and Pedda Sunkanna.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
యం.డి.వి. జోగయ్య శర్మ
అర్జీదారులపరము వకీలు,
కర్నూలు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT CIVIL JUDGE, KURNOOL
E.P.No.668/2022 IN A.A.No.656/2021

Between:
M/s. Shriram City Union Finance Limited, Kurnool Company registered under the Indian Companies Act, doing Finance business, having its Registered Office at 123, Anqappa Naicken Street, Chennai-600 001 and a branch at Dhone, Represented by its G.P.A.Holder, Regeinol Manager, Sri.G.V.Ravi Chandra, S/o. G.V.Sreenivasulu. ...D.Hr
-Vs-
Rafiq Ahammad & Another's. ...J.Dr

ORDER 21 RULE 54 (1) ప్రకారం
J.D.Hr I న నోటీసులు
1. RAFIQ AHAMMAD MS
S/o. Shaik Allabaksh, R/o.D.no. 9-673, Thirunala area, Peapully, Kurnool Dist -518221. Ph-9963007276.

పై నెంబర్ ఇ.పిలో డి.హెచ్.ఆర్, జె.డి.ఆర్‌లపైన పొందిన అవార్డును అమలు జరుపుతు డి.హెచ్.ఆర్.కు రావాలసని అమలు అర్జి రాగోరి క్రింది షెడ్యూలు దాఖలు ఆస్థి జప్తి చేయమని ఉత్తర్వు కోరినాడు. ఇందులో జె.డి.ఆర్-1 అయిన నీకు ఆక్షేపణ ఉన్న 23-10-2024 తేదిన పగలు 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

SCHEDULE
Kurnool Dist., Pyapali Sub Dist., Pyapali Grama Panchayt, Pyapalli Village, 9th Ward Residential area, S.No.498,Ac.0.74 cents
BOUNDED ON :
East: Rastha,
West: Rastha
North Site of B. Ramesh,
South Site of Vinod Babu
Within the above boundaries:-
East to West 90 ft., or 27.42 meters
North to South 48.5 ft., 14.776 meters
Admeasuring 4365 sq. Ft., or 485 sq. Yards or 405.508 sq. Meters of site
Present decree holder value Rs. 20,00,000/-

ఎస్. షాషావళి,
D.Hr అడ్వకేట్, కర్నూలు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, ప్రొద్దుటూరు నందు
I.A.No. 445/2022 &
I.A.No. 446/2022 &
I.A.No. 447/2022 in
in O.S.No.203 of 2018

చిన్న వెంకటన్న గారి ఫక్కీరమ్మ భర్త సి.వి.రామాంజనేయులు, డోర్‌నెం. 3/12,తిరుమలాయపల్లె గ్రామం & పోస్టు, కొండాపురం(మం), వైఎస్ఆర్ కడప జిల్లా,
..**పిటిషనర్ / వాది**
VS
1) తలారి దాసయ్య S/o తలారి చెన్నప్ప గారు మరణించినందున అతని వారసులు రెస్పాండెంట్స్ 3 నుండి 5 వరకు
2) తలారి రంగమ్మ W/o దాసయ్య ,C/o చెన్నకేశవ హోటల్, బాలాజీ నగర్, నియర్ ఎంఆర్‌ఓ ఆఫీస్, సింగరాయ కొండ గ్రామం & పోస్టు, ప్రకాశం జిల్లా
3)ముకాని రమ W/o రవి, 35 సం॥లు, వైకుంతపురం వీధి, కావలి పోస్టు & మండలం, నెల్లూరు జిల్లా
4) బుడ్డా తలారి నాగమ్మ W/o గంగయ్య, కనకాద్రిపల్లి గ్రామం & పోస్టు, కొలిమిగుండ్ల(మం),కర్నూలు జిల్లా,
5) తలారి సుజాత, W/o శ్రీనివాసులు, మైపాడు గ్రామం, ఇందుకూరి పేట మం, నెల్లూరు జిల్లా
...**రెస్పాండెంట్స్/ప్రతివాదులు**

3 నుండి 5వ రెస్పాండెంట్స్‌కు నోటీసు

పై దావా నందు మొదటి రెస్పాండెంట్ అయిన తలారి దాసయ్య గారు 01.01.2020 వ తేదీన మరణించినందున ఆయన వారసులగు 3 నుండి 5 రెస్పాండెంట్లయిన మిమ్ములను O.S.No.203/2018 దావా నందు నందు ప్రతివాదులుగా చేర్చుటకు 01.04 2020 తేదీన అయిన అబేట్‌మెంట్ ఆర్డర్‌ను రద్దు కోరుతూ I.A.No. 445/2022ను మరియు 3 నుండి 5 ప్రతివాదులుగా మిమ్మల్ని దావాలో చేర్చి అవసరమైన మార్పులు చేయుటకు I.A.No. 446/2022ను మరియు పై పిటిషను వేయుటలో కలిగిన 670 రోజుల ఆలస్యమునకు మన్నించమని కోరుతూ I.A.No. 447/2022 పిటిషన్‌ను పిటిషనరు దాఖలు చేసి యున్నారు. పై పిటిషనులలో మీరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నోటీసులు యందు మీరు పై కోర్టు లో హాజరు అగుటకు గానే **17.10.2024** తేదీన వాయిదా ఉన్నది. సదరు తేదీన మీరు ఖుద్దున గాని ,వకీలు ద్వారా గాని ఉదయం **10.30 గంటలకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలను. లేనందట మీ పరోక్షమున పై పిటీషనులను తీర్మానించబడును

// BY ORDER OF THE COURT //
వాయిదా : **17.10.2024**
జింకా రవి, మెట్టుపల్లె సురేంద్రనాధ రడ్డి
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు,కడప జిల్లా

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, ప్రొద్దుటూరు నందు
I.A.No. 448/2022 &
I.A.No. 449/2022 &
I.A.No. 450/2022 in I.A.No.777/2018
in O.S.No.203 of 2018

చిన్న వెంకటన్న గారి ఫక్కీరమ్మ భర్త సి.వి.రామాంజనేయులు, డోర్‌నెం. 3/12,తిరుమలాయపల్లె గ్రామం & పోస్టు, కొండాపురం(మం), వైఎస్ఆర్ కడప జిల్లా,
..**పిటిషనర్ / వాది**
VS
1) తలారి దాసయ్య S/o తలారి చెన్నప్ప గారు మరణించినందున అతని వారసులు రెస్పాండెంట్స్ 3 నుండి 5 వరకు
2) తలారి రంగమ్మ W/o దాసయ్య ,C/o చెన్నకేశవ హోటల్, బాలాజీ నగర్, నియర్ ఎంఆర్‌ఓ ఆఫీస్, సింగరాయ కొండ గ్రామం & పోస్టు, ప్రకాశం జిల్లా
3)ముకాని రమ W/o రవి, 35 సం॥లు, వైకుంతపురం వీధి, కావలి పోస్టు & మండలం, నెల్లూరు జిల్లా
4) బుడ్డా తలారి నాగమ్మ W/o గంగయ్య, కనకాద్రిపల్లి గ్రామం & పోస్టు, కొలిమిగుండ్ల(మం),కర్నూలు జిల్లా,
5) తలారి సుజాత, W/o శ్రీనివాసులు, మైపాడు గ్రామం, ఇందుకూరి పేట మం, నెల్లూరు జిల్లా
...**రెస్పాండెంట్స్/ప్రతివాదులు**

3 నుండి 5వ రెస్పాండెంట్స్‌కు నోటీసు

పై దావా నందు మొదటి రెస్పాండెంట్ అయిన తలారి దాసయ్య గారు 01.01.2020 వ తేదీన మరణించినందున ఆయన వారసులగు 3 నుండి 5 రెస్పాండెంట్లయిన మిమ్ములను I.A.No.777/2018 ఇంజక్షన్ పిటిషన్ నందు రెస్పాండెంట్లుగా చేర్చుటకు మరియు పిటిషన్ నందు అవసరమైన మార్పులు చేయుటకు పిటిషనరు I.A.No. 448/2022 మరియు 01.04 2020 తేదీన అయిన అబేట్‌మెంట్ ఆర్డర్‌ను రద్దు కోరుతూ పిటిషన్ I.A.No. 449/2022ను మరియు పై పిటిషన్లు వేయుటలో కలిగిన 670 రోజుల ఆలస్యమునకు మన్నించమని కోరుతూ I.A.No. 450/2022 పిటిషన్ దాఖలు చేసి యున్నారు. పై పిటిషనులలో మీరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నోటీసులు యందు మీరు పై కోర్టు లో హాజరు అగుటకు గానే **17.10.2024** తేదీన వాయిదా ఉన్నది. సదరు తేదీన మీరు ఖుద్దున గాని ,వకీలు ద్వారా గాని ఉదయం **10.30 గంటలకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలను. లేనందట మీ పరోక్షమున పై పిటీషనులను తీర్మానించబడును

// BY ORDER OF THE COURT //
వాయిదా : **17.10.2024**
జింకా రవి, మెట్టుపల్లె సురేంద్రనాధ రడ్డి
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు,కడప జిల్లా